TGTEL/26/A0372

మన మహతి న్యూస్

తెలుగు దిన పత్రిక

ఎడిటర్ : బజ్జుర్ల శ్రీనివాస్, డాక్టర్. ప్రకాస్ జాదవ్ సంపుటి : 01 సంచిక : 38 గురువారం, మార్చి 05, 2026 , పేజీలు - 5 వెల: 4/- manamahatinews.com

## కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాతో భేటీ కానున్న

# సీఎం రేవంత్



**న్యూఢిల్లీ, మార్చి 04:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి న్యూఢిల్లీ పర్యటన బిజీ బిజీగా సాగుతోంది. బుధవారం రాత్రి కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ కానున్నారు. అందుకోసం అమిత్ షా కార్యాలయానికి ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి చేరుకున్నారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలు చర్చించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. సీఎం వెంట తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి, ఎస్ఐబీ ఐజీ సుమతి, ఇంటెలిజెన్స్ అదనపు డైరెక్టర్ విజయ్ కుమార్ ఉన్నారు. అదీకాక ఇటీవల పలువురు మావోయిస్టు అగ్రనేతలు దేవ్ జీ అలియాస్ తిప్పిరి తిరుపతి, మల్లా రాజిరెడ్డి, నూనె నర్సింహరెడ్డి తదితరులు తెలంగాణ ప్రభుత్వం ఎదుట లొంగిపోయారు.దేశంలో మావోయిస్టులు నిర్మూలించేందుకు కేంద్రం నిర్దేశించుకున్న లక్ష్యం ఆపరేషన్ కగార్ మరికొద్ది రోజుల్లో ముగియనుంది. అలాంటి వేళ.. మార్చి మొదటి వారంలో అగ్రనేతలంతా ఒకేసారి తెలంగాణ ప్రభుత్వం ఎదుట లొంగిపోవడం దేశవ్యాప్తంగా చర్చ జరిగింది. అలాగే మావోయిస్ట్ పార్టీ కార్యదర్శి గణపతి అలియాస్ ముప్పాళ్ల లక్ష్మణ రావు నేపాల్‌లో ఉన్నారంటూ వార్త కథనాలు వెలువడ్డాయి. ఆయన ప్రస్తుతం వృద్ధాప్య సమస్యలతో బాధపడుతున్నారని సదరు కథనాల్లో స్పష్టం చేశారు. ఆయన్ని స్వదేశం తీసుకొచ్చేందుకు తెలంగాణ పోలీసులు ఇప్పటికే రంగంలోకి దిగారాంటూ ప్రచారం సాగుతోంది.ఇంకోవైపు దశాబ్దాలుగా అజ్ఞాతంలో ఉన్న గణపతి లొంగిపోవాలంటూ ఆయన సోదరుడు ఇప్పటికే మీడియా ద్వారా కోరిన విషయం విదితమే. ఈ మావోయిస్ట్ అగ్రనేతలు ఆసిఫాబాద్ అడవుల్లో పోలీసులు ఎదుట లొంగిపోయారు. వీరి లొంగుబాటులో తెలంగాణ పోలీసులు అత్యంత కీలకంగా వ్యవహరించారనే ప్రచారం సాగుతోంది. అలాంటి వేళ.. సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో డీజీపీతోపాటు సుమతి, విజయ్ కుమార్‌లను అమిత్ షా స్వయంగా అభినందించనున్నారని చర్చ నడుస్తోంది.

## తెలంగాణలో జనాభా లెక్కల సేకరణ..

## మే 11 నుంచి ఇళ్ల గణన: సీఎస్



**హైదరాబాద్ :** కేంద్రం దేశవ్యాప్తంగా నిర్వహించ తలపెట్టిన జనగణన ప్రక్రియలో భాగంగా.. తెలంగాణలో మొ దటి దశ పనులను అత్యంత పకడ్బందీగా నిర్వహించేందుకు రేవంత్ ప్రభుత్వం రెడీ అవుతోంది. మే 11 నుంచి జూన్ 9 వరకు రాష్ట్రంలోని ప్రతి ఇల్లు, కట్టడాల వివరాల నమోదు కార్యక్రమాన్ని నిర్వహించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు తాజాగా అధికారులను ఆదే శించారు. సెక్రటేరియట్‌లో అన్ని శాఖల కార్యదర్శులు, జిల్లా కలెక్టర్లతో సమీక్షా సమావేశం నిర్వ హించిన ఆయన.. కీలక మార్గదర్శకాలను విడుదల చేశారు. జనాభా లెక్కల విభాగం రాష్ట్ర సంచా లకురాలు భారతీ హోళికెరితో కలిసి ఆయన ఇళ్ల లెక్కింపు ప్రక్రియపై సుదీర్ఘంగా చర్చించారు.ఇక ఈసారి జనాభా లెక్కల సేకరణలో ఒక చారిత్రాత్మక మార్పు చోటుచేసుకోబోతోంది. దేశ చరిత్ర లోనే మొదటిసారిగా ఈ ప్రక్రియను పూర్తిస్థాయి డిజిటల్ విధానంలో కొనసాగించనున్నారు. క్షేత్రసాధ్యిలో డేటా సేకరించేందుకు ప్రత్యేకంగా రూపొందించిన మొబైల్ అప్లికేషన్‌ను సైతం వినియోగించనున్నారు. జనభాను లెక్కించే సిబ్బంది నేరుగా తమ స్మార్ట్‌ఫోన్‌ల ద్వారా వివరాలను నమోదు చేస్తారు. దీనివల్ల సమాచారం అత్యంత వేగంగా, కచ్చితత్వంతో కేంద్రీకృత వ్యవస్థకు చేరుతుంది. ప్రభుత్వ యంత్రాంగమే కాకుండా, పౌరులు తమ వివరాలను తామే స్వయంగా నమోదు చేసుకునే సెల్ఫ్-ఎన్యూమరేషన్ సౌకర్యాన్ని సైతం సర్కార్ ప్రభుత్వం కల్పిస్తోంది. ఈ ఆన్‌లైన్ నమోదు ప్రక్రియ మే 11కి 15 రోజుల ముందే ప్రారంభమవుతుందని సీఎస్ కె. రామకృష్ణారావు వెల్లడించారు.క్షేత్రస్థాయిలో వివరాల సేకరణ సమయంలో ఎలాంటి పొరపాట్లకు తావుండకూడదని కలెక్టర్లను సీఎస్ హెచ్చరించారు. రాష్ట్రంలోని ప్రతి గ్రామం, మండలం భౌగోళిక సరిహద్దులను పకాక్గా నిర్ధారించుకోవాలన్నారు. రాష్ట్రంలోని ఏ ఒక్క ఇల్లు, నివాసం, మారుమూల కుగ్రామం లేదా పట్టణ మురికివాడను కూడా ఈ జాబితా నుంచి మినహాయించకూడదన్నారు. ప్రతి కట్టడం వివరాలు తప్పనిసరిగా రికార్డుల్లోకి ఎక్కాలని సీఎస్ స్పష్టం చేశారు. ఈ భారీ కార్యక్రమం విజయవంతం కావడానికి గణకులు, పర్యవేక్షకులకు ముందస్తుగా శిక్షణ ఇవ్వాలని ఆదేశించారు.

## ఐఏఎస్, ఐపీఎస్‌ల బదిలీలపై హరీశ్‌రావు ఆగ్రహం



**హైదరాబాద్ ::** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీరుపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ కీలక నేత హరీ శ్‌రావు తీవ్ర స్థాయిలో విరుచుకు పడ్డారు. ముఖ్యమంత్రికి అసలు పరిపాలన చేయడం రావడం లేదని ఆయన విమర్శిం చారు. ఐఏ ఎస్, ఐపీఎస్ అధికారులను పదేపదే బదిలీ చేస్తూ ప్రభుత్వం వారిని మానసిక ఆందో ళనకు గురిచేస్తోందని ఆయన ఆరోపించారు. అధికారులు ఒక ప్రాంతంలో పరిస్థితులను అర్థం చేసుకునేలోపే వారిని మార్చేయడం వల్ల రాష్ట్రంలో పాలన పూర్తిగా కుంటుపడుతోందని హరీశ్‌రావు ఆవేదన వ్యక్తం చేశారు.

## భూములు కోల్పోయే రైతులను అన్ని రకాలుగా

# ఆదుకుంటాం



**హైదరాబాద్, మార్చి 4:** ఇరిగేషన్ శాఖ అధికారులతో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి , సీతక్క పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సచివాలయంలో సమావేశం నిర్వహించారు. ములుగు జిల్లా పరిధిలోని వివిధ ఇరిగేషన్ ప్రాజెక్టుల పనుల పురోగతిపై సమీక్షించారు. అనంతరం మంత్రులు మాట్లాడుతూ.. ములుగు జిల్లాలోని ఇరిగేషన్ ప్రాజెక్టులను ప్రాధాన్యం ఆధారంగా త్వరగా పూర్తి చేస్తామని తెలిపారు. భూసేకరణకు సంబంధించిన అంచనాలు, ప్రతిపాదనలను 15 రోజుల్లో సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.భూసేకరణ పూర్తయ్యాక సీఎం దృష్టికి తీసుకెళ్లి నష్టపరిహారాన్ని వెంటనే చెల్లించి పనులు ప్రారంభిస్తామని మంత్రులు తెలిపారు. అన్ని ప్రక్రియలు పూర్తయ్యాక పరిహార చెల్లింపుకు సిద్ధంగా ఉన్నామని.. భూములు కోల్పోయే రైతులకు మంచి ప్యాకేజీ ఇచ్చి అన్ని రకాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. స్వయంగా తామే రైతుల వద్దకు వెళ్లి భూసేకరణ ప్రక్రియ చేపడతామని మంత్రులు వెల్లడించారు. గత ప్రభుత్వం భూసేకరణ, పరిహారంపై మొండిగా వ్యవహరించిందని విమర్శించారు. తమ ప్రభుత్వం రైతుల పక్షాన ఉందని, వారికి అమోదయోగ్యమైన ప్యాకేజీ ఇచ్చి భూములు సేకరిస్తామని చెప్పారు.రామప్ప - లక్నవరం ఇంటర్ లింకింగ్ ప్రాజెక్టుకు అదనపు నిధులు కేటాయించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. జిల్లా అధికార యంత్రాంగం, ఇరిగేషన్ శాఖలు సమన్వయంతో పనిచేసి ములుగు రైతులకు సాగునీరు అందించాలని మంత్రులు ఆదేశించారు. దేవాదుల ప్రాజెక్టుకు అవసరమైన భూసేకరణపై 15 రోజుల్లో మరోసారి సమావేశం నిర్వహించి ప్రత్యేకంగా చర్చిస్తామని మంత్రులు పేర్కొన్నారు. సమ్మక్క సారాలమ్మ ప్రాజెక్టుపై చత్తీస్‌గఢ్ అభ్యంతరాలు వ్యక్తం చేస్తోందని, అక్కడ ముంపు బాధితులకు పరిహారం చెల్లిస్తామని స్పష్టం చేశారు. పెండింగ్ పనుల జాప్యంపై కాంట్రాక్టర్లపై మంత్రులు ఆగ్రహం వ్యక్తం చేశారు. త్వరితగతిన పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఏవైనా ఇబ్బందులుంటే పరిష్కరిస్తామని మంత్రులు పేర్కొన్నారు.

## ఇది మనిషి సృష్టించిన విషాదం


### ఇరాన్‌లో 165 మంది బాలికల మృతిపై కేటీఆర్ కామెంట్



**హైదరాబాద్ :** ఇరాన్ పై ఇజ్రాయెల్ , అమెరికా దాడులతో మధ్యప్రాచ్యం అట్టుడుకుతోంది. ఇజ్రాయెల్, అమెరికా బలగాలు వైమానికి దాడులతో ఇరాన్‌ను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. ఇరాన్ కూడా ఇజ్రాయెల్‌పైన, తన పరిసర దేశాల్లోని అమెరికా సైనిక స్థావరాలపైన ప్రతిదాడులు చేస్తోంది. ఫలితంగా పశ్చిమాసియాలో పరిస్థితులు ఉద్రిక్తంగా మారాయి.ఈ నేపథ్యంలో ఈ మారణహోమంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కామెంట్ చేశారు. ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్తంగా జరిపిన దాడుల్లో ఓ బాలికల పాఠశాల నేలమట్టమవగా.. ఆ శిథిలాల కింద చిక్కుకుని 165 మంది బాలికలు ప్రాణాలు కోల్పోయారు. ఇవాళ వారి అంత్యక్రియలు విషాదకరంగా జరిగాయి.ఈ నేపథ్యంలో.. 'పాఠశాలపై ఇజ్రాయెల్, అమెరికా బలగాలు జరిపిన దాడుల్లో ప్రాణాలు కోల్పోయిన 165 మంది బాలికల అంత్యక్రియలకు సంబంధించిన భయంకరమైన, మనసును కలచివేసే దృశ్యాలు..' అని పేర్కొంటూ కేటీఆర్ ఆ మరణించిన బాలికల సామూహిక సమాధుల దృశ్యాన్ని తన అధికారిక ఎక్స్ ఖాతాలో షేర్ చేశారు.యుద్ధం ఆవశ్యకత గురించి చెబుతున్న ఉద్దేశాలు ఏవైనా ఇది మనిషి సృష్టించిన విషాదమేనని కేటీఆర్ పేర్కొన్నారు. ఈ యుద్ధం రాబోయే తరాలకు బాధను, విషాదాన్ని మాత్రమే మిగిల్చుతుందని తన ఎక్స్ పోస్టులో రాసుకొచ్చారు.

## శ్రీలంక తీరంలో ఇరాన్

# యుద్ధనౌకపై దాడి



**శ్రీలంక :** పశ్చిమాసియాలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్నాయి. బుధవారం కూడా దాడులు ప్రతిదాడులతో పశ్చిమాసియా అట్టుడుకుతోంది. ఇరాన్, లెబనాన్ రాజధానులపై అమెరికా-ఇజ్రాయెల్ బాంబుల వర్షం కురిపిస్తున్నాయి. మరోవైపు ఇరాన్ కూడా ప్రతీగా అమెరికా కాన్సులేట్‌పై దాడులు చేస్తోంది.శ్రీలంక తీరంలో ఇరాన్ యుద్ధనౌకపై దాడిఇరాన్‌కు చెందిన ఐరిస్ డెనా అనే యుద్ధ నౌకపై దాడిఇరాన్ యుద్ధనౌకపై దాడిలో 101 మంది గల్లంతు, 32 మందికి గాయాలుమునిగిపోతున్న యుద్ధనౌక నుంచి 32 మందిని కాపాడామన్న శ్రీలంక నేవీఅమెరికాతో చర్చలు జరిపే ఆలోచన తమకు లేదని ఇరాన్ తేల్చి చెప్పింది. అమెరికా యుద్ధాన్ని కొనసాగించవచ్చని ఖమేనీ సన్నిహితుడు ఒకరు పేర్కొన్నారు. తమతో ఇరాన్ చర్చలు జరిపేందుకు ప్రయత్నిస్తుందని ట్రంప్ చేసిన కామెంట్స్ కు కౌంటర్?గా ఇరాన్ ఈ ప్రకటన విడుదల చేసింది.అమెరికా, ఇజ్రాయెల్‌పై 40 క్షిపణులు ప్రయోగించిన ఇరాన్ సైన్యంఇరాక్, కువైట్‌లోని అమెరికా స్థావరాలపై ఇరాన్ డ్రోన్ల దాడివందలకొద్దీ డ్రోన్లతో దాడి చేశామని ప్రకటించిన ఇరాన్ఇరాన్ సుప్రీం లీడర్‌గా ఎవరిని ఎన్నుకున్నా చంపేస్తామన్న ఇజ్రాయెల్ఇప్పటివరకు ఇరాన్‌లో 1,097 మంది చనిపోయినట్లు యూఎస్ మానవహక్కుల సంస్థ వెల్లడిప్రస్తుతం అందుతున్న సమాచారం ప్రకారం, శ్రీలంక నేవీ ఇప్పటివరకు 32 మందిని సురక్షితంగా రక్షించి ఒడ్డుకు చేర్చింది. గాయపడిన వారందరికీ స్థానిక ఆస్పత్రుల్లో అత్యవసర చికిత్స అందిస్తున్నారు. అయితే, గల్లంతైన మిగిలిన వారి కోసం గాలింపు చర్యలు ఇంకా కొనసాగుతున్నాయి. ఈ దాడి ఎవరు చేశారు ఎందుకు అనే విషయాలపై స్పష్టత రావాల్సి ఉంది. ఈ ఘటన అంతర్జాతీయ స్థాయిలో కలకలం సృష్టిస్తోంది.

## కమిషన్ వేసే అధికారం ప్రభుత్వానికి ఉంది

■ కాళేశ్వరం ప్రాజెక్టుపై హైకోర్టులో సర్కారు




**హైదరాబాద్ :** కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన బ్యారేజీల నిర్మాణంతోపాటు మేడిగడ్డ కూలిపోవడానికి సంబంధించి బాధ్యులను గుర్తించడానికి జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఏర్పాటులో ఎలాంటి దురుద్దేశాలుగానీ ముందస్తు ప్రణాళికలుగానీ ఏమీ లేవని ప్రభుత్వం హైకోర్టుకు స్పష్టం చేసింది. కమిషన్ అఫ్ ఎంక్వరీస్ చట్టం ప్రకారం కమిషన్ వేసే అధికారం ప్రభుత్వానికి ఉందని ఈ అధికారం కింద జీవో నంబర్ 6ను జారీ చేసినట్లు పేర్కొంది.అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి వాదనలు : కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణం, నిర్వహణల్లో జరిగిన అవకతవకలపై విచారణ నిమిత్తం జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నియామకాన్ని వ్యతిరేకిస్తూ కేసీఆర్?, హరీశ్ రావు, ఐఏఎస్? అధికారిణి స్మితా సభర్వాల్, మాజీ ఐఏఎస్? ఎస్?కే జోషి దాఖలు చేసిన పిటిషన్లపై హైకోర్టులో ప్రధాన న్యాయమూర్తి ధర్మాసనం విచారణ కొనసాగుతోంది. మంగళవారం ప్రభుత్వం తరపున అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి వాదనలు వినిపించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణంతోపాటు మేడిగడ్డ కూలిపోవడానికి సంబంధించి బాధ్యులను గుర్తించడానికి జస్టిస్ ఘోష్ కమిషన్ ఏర్పాటులో ఎలాంటి దురుద్దేశాలుగానీ, ముందస్తు ప్రణాళికలుగానీ ఏమీ లేవని ప్రభుత్వం హైకోర్టుకు స్పష్టం చేసింది.జీవో నంబర్ 6ను జారీ : మేడిగడ్డ కుంగిపోయిన నేపథ్యంలో ప్రజాప్రయోజనాల్లో భాగంగానే కమిషన్ నియామకం జరిగిందని తెలిపింది. కమిషన్ అఫ్ ఎంక్వరీస్ చట్టంలోని సెక్షన్ 3 ప్రకారం కమిషన్ వేసే అధికారం ప్రభుత్వానికి ఉందని ఈ అధికారం కింద జీవో నంబర్ 6ను జారీ చేసినట్లు పేర్కొంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఏలేరు కమిషన్ ఏర్పాటును సుప్రీం కోర్టు కూడా సమర్థించిందన్నారు. కమిషన్ ఏర్పాటు విధివిధానాల ప్రకారం నోటీసులు జారీ చేసి విచారణ చేపట్టిందన్నారు. అందువల్ల ప్రజాప్రయోజనాలకు సంబంధించిన విషయాల్లో కమిషన్‌ను ఏర్పాటు చేసే అధికారం ప్రభుత్వానికి ఉందని సుదర్శన్ రెడ్డి స్పష్టం చేశారు.

## ఏపీలో టీనేజ్ ప్రెగ్నెన్సీలు

# పెరుగుతున్నాయి




**విజయవాడ, మార్చి 04:** ఆంధ్రప్రదేశ్‌లో టీనేజ్ ప్రెగ్నెన్సీలు అధికమవుతున్నాయని ఏపీ మహిళా కమిషన్ చైర్ పర్సన్ రాయపాటి శైలజ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ జాబితాలో జాతీయ స్థాయిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మూడో స్థానంలో ఉందని తెలిపారు. బుధవారం విజయవాడలో రాయపాటి శైలజ విలేకర్లతో మాట్లాడుతూ.. విశాఖపట్నం మినహా అన్ని జిల్లాల్లో టీనేజ్ ప్రెగ్నెన్సీలు అధికంగా ఉన్నాయన్నారు. ఈ అంశంపై అన్ని విభాగాలతో కలిసి రాష్ట్రస్థాయి సమావేశం ఏర్పాటు చేశామని వివరించారు.ఒక్కొక్క జిల్లాలో కలెక్టర్ ఆధ్వర్యంలో కార్యక్రమాలు జరుగుతున్నాయని చెప్పారు. ప్రస్తుతం ఇవి పల్నాడు, కర్నూలు జిల్లాల్లో జరుగుతున్నాయని వివరించారు. అలాగే స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఆరోగ్యం మీద పిల్లలకు అవగాహన కల్పిస్తున్నామని పేర్కొన్నారు. విలేజ్ డెవలప్‌మెంట్ పేరుతో గ్రామీణ ప్రాంతాల్లో సైతం ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు.తల్లిదండ్రులు చదువుకోకపోవడం వల్ల కూడా టీనేజ్ ప్రెగ్నెన్సీలు పెరిగే అవకాశం ఉందని మహిళా కమిషన్ చైర్ పర్సన్ రాయపాటి శైలజ అభిప్రాయపడ్డారు. ఈ నేపథ్యంలో దీనిపై తల్లిదండ్రులకు సైతం అవగాహన కల్పిస్తున్నామన్నారు. సోషల్ మీడియా ద్వారా సైతం టీనేజర్లు ఆకర్షణకు గురవుతున్నారని తెలిపారు. టీనేజ్ ప్రెగ్నెన్సీలు పెరిగిపోవడానికి ఇదీ ఓ కారణమని రాయపాటి శైలజ ఆందోళన వ్యక్తం చేశారు.

# స్వామివారికి పట్టు వస్త్రాలు తలంబ్రాలు సమర్పించే గౌరవం స్థానిక కుటుంబం అయిన మా వారసులకు మాత్రమే ఉంది

**- భూ ధర్మకర్త దారా నరసయ్య వారి కుటుంబం!**

**మన మహతి ప్రతినిధి:బ్రమరాంబ గంపలగూడెం న్యూస్ మార్చి.5**
ఎన్టీఆర్ జిల్లా గంపలగూడెం మండలం నెమలి గ్రామంలోని శ్రీ వేణుగోపాల స్వామి దేవస్థానం స్వామి వారి కళ్యాణానికి పట్టు వస్త్రాలు మరియు తలంబ్రాలు సమర్పించే గౌరవం,హక్కు మా స్థానిక కుటుంబ వారసులకు మాత్రమే ఉంటుంది. అని భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు అన్నవరపు సత్యనారాయణ తెలిపారు.మా తాతయ్య ధారా నర్సయ్య సొంత స్థలంలో వెలిసినది. ఆలయంలో ఉన్న శిలాఫలకంలో కూడా ధారా నర్సయ్య స్థలంలో స్వామివారి విగ్రహం బయటపడి 23-03-1953 న ప్రతిష్ఠ జరిగినట్లు స్పష్టంగా నమోదు ఉంది. అప్పటి నుండి మా కుటుంబమే స్వామివారికి పూజలు నిర్వహిస్తూ ఆలయ సంప్రదాయాలను కొనసాగిస్తోంది.




మా తాతయ్య కి ముగ్గురు కుమారులు ధారా రాఘవులు,ధారా రామారావు, ధారా సత్యనారాయణ అలాగే నలుగురు కుమార్తెలు సీతారావమ్మ, రాంబాయి,మీనాక్షి,సుశీల.వారి వారసులుగా మేము ఈ ఆలయ సంప్రదాయాన్ని కొనసాగిస్తున్నాం.
నేను ధారా నర్సయ్య కుమార్తె సుశీల కుమారుడిని.ఆలయ సంప్రదాయం ప్రకారం స్వామివారి కళ్యాణం సమయంలో పట్టు వస్త్రాలు మరియు తలంబ్రాలు సమర్పించే గౌరవం స్థాపక కుటుంబమైన మా వారసులకు చెందాలి.ఈ విషయంపై మేము ఇప్పటికే ఎండోమెంట్స్ కమిషనర్ కి పిటిషన్ ఇచ్చాం. అక్కడ ఉన్న అధికారులు మాత్రం ఈ విషయంపై వివక్ష చూపుతూ కుట్టిలతముతోనే ఉన్నారని అనుకోక తప్పదని అన్నవరం ఆరోపించారు. మేము ఎండోమెంట్కు ఇచ్చిన
ఆ పిటిషన్ ఒక సంవత్సరం నుంచి పెండింగ్‌లో ఉంది ఆలయ సంప్రదాయాలను మా కుటుంబం గౌరవిస్తూ స్థాపక కుటుంబ హక్కులను ప్రభుత్వం గుర్తించి న్యాయం చేయాలని కోరుతున్నట్లు ఆలయ భూ ధర్మకర్తలు అయిన అన్నవరపు సత్యనారాయణ ఈ సందర్భంగా ప్రకటన ద్వారా తెలిపారు

## మాజీ ఎంపీ ప్రొఫెసర్ అజ్మీర సీతారాం నాయక్ దంపతులు కోడవటంచ లక్ష్మీనరసింహా స్వామి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమంలో







**భూపాలపల్లి జిల్లా మార్చ్ 4 న్యూస్** భూపాలపల్లి జిల్లా కోడవటంచ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్న మాజీ పార్లమెంట్ సభ్యులు ప్రొఫెసర్ అజ్మీర శారద సీతారాం నాయక్ దంపతులు పూజారి గర్భగుడి సన్నిధిలో ప్రత్యేక పూజా కార్యక్రమం వేదమంత్రాలతో పూజ నిర్వహించడం జరిగింది గుడి సన్నిధిలో కండవతో సన్మానించి ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించారు పూజారికి గుడి చైర్మన్ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్న మాజీ పార్లమెంట్ సభ్యులు అజ్మీర సీతారాం నాయక్

# కరెంట్ కోతలతో తిరువూరు రైతన్నల వికట్లు

**మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ తిరువూరు న్యూస్,మార్చి. 5**
ఎన్టీఆర్ జిల్లా,తిరువూరు లో తిరువూరు పరిధిలోని గ్రామాల్లో విద్యుత్ కోతలు తీవ్రంగా ప్రభావం చూపుతున్నాయి. ముఖ్యంగా చిట్టేల గ్రామం సహా పరిసర ప్రాంతాల్లో రోజుకు కేవలం రెండు నుంచి మూడు గంటలపాటు మాత్రమే కరెంట్ సరఫరా చేస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రస్తుతం వరి పంట పొట్టకు వచ్చిన కీలక దశలో ఉండగా,సమయానికి నీటి పారుదల లేక పంటలు ఎండిపోతాయేమోనన్న భయం రైతుల్లో నెలకొంది. ఈ సమయంలో నిరంతర విద్యుత్ సరఫరా అవసరం ఉన్నప్పటికీ తరచూ కరెంట్ కోతలు విధించడం రైతులను ఆందోళనకు గురి చేస్తోంది.సంబంధిత సబ్ స్టేషన్‌కు ఫోన్ ద్వారా సంప్రదిస్తే మరమ్మత్తులు జరుగుతున్నాయి అని సమాధానం చెబుతూ సమస్యనుతప్పించుకుంటున్నారని గ్రామస్తులు




ఆరోపిస్తున్నారు.అయితే ఈ మరమ్మత్తులు ఎప్పటికి పూర్తవుతాయన్న దానిపై స్పష్టత ఇవ్వడం లేదని వారు అంటున్నారు.పంటలు చేతికొచ్చే సమయంలో ఇలాంటి విద్యుత్ అంతరాయం కలగడం వల్ల తీవ్ర నష్టాలు వాటిల్లే అవకాశముందని రైతులు పేర్కొంటున్నారు. వెంటనే ఉన్నతాధికారులు స్పందించి సబ్ స్టేషన్‌లోని సాంకేతిక సమస్యలను త్వరితగతిన పరిష్కరించి, వ్యవసాయానికి అవసరమైనంత విద్యుత్ సరఫరా చేయాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.రైతుల ఆందోళనను దృష్టిలో ఉంచుకుని అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

## తిరువూరు రెవెన్యూ డివిజనల్ అధికారిగా నూతన బాధ్యతలు చేపట్టిన - కే.పోసి బాబు



**మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ తిరువూరు న్యూస్,మార్చి.5**
తిరువూరు రెవెన్యూ డివిజనల్ అధికారి గా నూతన బాధ్యతలు చేపట్టిన కే.పోసి బాబు విజయవాడ లో ఫారెస్ట్ సెటిల్ మెంట్ అధికారిగా పని చేస్తు తిరువూరు రెవెన్యూ డివిజనల్ అధికారిగా బదిలీపై వచ్చి నూతన బాధ్యతలు చేపట్టిన అధికారి పోసి బాబు.ఇప్పటి వరకూ తిరువూరు రెవెన్యూ డివిజనల్ అధికారి గా పనిచేస్తు ఉన్న అధికారి మాధురి ఉన్నత చదువుల కోసం సెలవు పై వెళ్లినట్లు అధికారిక ప్రకటన.

# సూచనల కంటే సలహాలే మేలుమార్గదర్శి వికాసాభివృద్ధి కార్యక్రమం (ఎండీపీ)లో స్పష్టీకరించిన నిపుణులు.



**సంగారెడ్డి, మార్చ్ 04,మన మహతి న్యూస్ :**
విద్యార్థు(మెంటీ)లకు మార్గదర్శి (మెంటార్)గా వ్యవహరించే అధ్యాపకులు, వారికి సూచనలు ఇవ్వడం కంటే సలహా పూర్వకంగా చెప్పడమే మేలని నిపుణులు అభిప్రాయపడ్డారు. హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో మూడు రోజుల మెంటర్ డెవలప్ మెంట్ ప్రోగ్రామ్ (ఎండీపీ) బుధవారం ఆరంభమైంది. ఈ కార్యక్రమాన్ని ప్రొఫెసర్ పి.సరిత, డాక్టర్ రోజీనా మాథ్యూల నేతృత్వంలో, గీతం కెరీర్ గైడెన్స్ సెంటర్ (జీసీజీసీ)లోని కౌన్సెలింగ్ అండ్ మెంటరింగ్ (సీసీ అండ్ ఎం) సీనియర్ డైరెక్టర్ ప్రొఫెసర్ కె.వి. ఉమాదేవి పర్యవేక్షణలో దీనిని నిర్వహిస్తున్నారు.గీతంలోని మార్గదర్శక పర్యావరణ వ్యవస్థను (మెంటరింగ్ ఎకోసిస్టమ్) బలోపేతం చేయడానికి ఈ శిక్షణను ఏర్పాటు చేయగా, మూడు ప్రాంగణాలకు చెందిన దాదాపు 210



మంది అధ్యాపకులు ఇందులో పాల్గొంటున్నారు. గతంలో, టాలెంట్ మెట్రిక్స్ సంస్థ సహకారంతో ఐదుసార్లు ఈ కార్యక్రమాన్ని నిర్వహించి, గీతం మూడు ప్రాంగణాలలోని దాదాపు 1400 అధ్యాపకులకు సమిష్టిగా శిక్షణ, సర్టిఫైడ్ మెంటర్లుగా గుర్తింపును ఇచ్చారు. 25 ఏళ్లకు పైగా అనుభవం కలిగిన మేనేజ్ మెంట్ కన్సల్టింగ్, టాలెంట్ ట్రాన్స్ ఫర్మేషన్ సంస్థ టాలెంట్ మెట్రిక్స్, అంచనా, అభివృద్ధి పద్ధతులలో లోతైన నైపుణ్యాన్ని గడిచింది. ఈ సంస్థ మనదేశమంతటా ప్రముఖ కార్పొరేట్లతో భాగస్వామ్యం కలిగి ఉండడమే గాక, నాయకత్వ అభివృద్ధి, సామర్థ్య మెరుగుదలకు గణనీయంగా దోహదపడుతోంది. ప్రస్తుత శిక్షణ కార్యక్రమాన్ని అనుభవజ్ఞులైన నిపుణులు రవీంద్రనాథ్ మోక్షగుండం, శ్రీనివాస్ గొట్టుముక్కల నిర్వహిస్తున్నారు. మెంటరింగ్, నాయకత్వ అభివృద్ధి, సంస్థాగత పరివర్తనలో వీరికి మూడు దశాబ్దాలకు పైగా అనుభవం ఉంది.అధ్యాపక మార్గదర్శకులను అధునాతన మార్గదర్శక నైపుణ్యాలు, ప్రభావవంతమైన కమ్యూనికేషన్ వ్యూహాలు, విద్యార్థుల విద్యా, వృత్తిపరమైన, వ్యక్తిగత వృద్ధికి తోడ్పడే ఆచరణాత్మక సాధనాలతో సన్నద్ధం చేసేలా ఈ మూడు రోజుల కార్యక్రమాన్ని రూపొందించారు. గీతం మెంటర్ కోఆర్డినేటర్లు డాక్టర్ విష్ణు నందిమల్ల, డాక్టర్ ఎం.విన్యాస్, డాక్టర్ వి.బి.తుషార్, డాక్టర్ బి.జ్యోతి, డాక్టర్ ప్రవీణ్ కుమార్, డాక్టర్ జి.వి.రమ్య ఈ ఎండీపీని సమన్వయం చేస్తున్నారు.ఇటువంటి నిర్మాణాత్మక చొరవల ద్వారా, గీతం అధ్యాపకులను ప్రభావవంతమైన మార్గదర్శకులుగా తీర్చిదిద్దడం ద్వారా సమగ్ర విద్యార్థి అభివృద్ధికి తన నిబద్ధతను బలోపేతం చేస్తూనే ఉంది.

## వాడ వాడల హోలీ సంబరాలు



**మన మహతి న్యూస్ కొత్తగూడెం** కొత్తగూడెం పట్టణంలో హోలీ పండుగ సందర్భంగా కుల మతాలకు అతీతంగా ఘనంగా జరుపుకున్నారు.ఒకరినొకరు రంగులు చల్లుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.ఈ సంబరాలలో టాటా ఎ ఐ జక్కుల సతీష్ మేనేజర్,రాహుల్ వెంకటేష్ బామ్,శివప్రసాద్ దేవునూరి,తెల్లూరి నాగరాజు,జంపన్న, శశాంక్ తదితరులు పాల్గొన్నారు

# సంగారెడ్డి జిల్లా పోలీసు కార్యాలయంలో హోలీ సంబరాలు.

**- రంగులు పూసి, సిబ్బందితో కలిసి ఆనందంగా హోలీ వేడుకల్లో పాల్గొన్న జిల్లా ఎస్పీ.**
**- స్నేహభావంతో, ప్రశాంత వాతావరణంలో హోలీ జరుపుకోవాలి.**
**- ఈ రంగుల హోలీ మీ జీవితాలలో వెలుగులు నింపాలని ఆకాంక్షిస్తూ జిల్లా ప్రజలకు హోలీ శుభాకాంక్షలు తెలియజేసిన -**
**- జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్.**





**సంగారెడ్డి, మార్చ్ 04,మన మహతి న్యూస్ :**
జిల్లా పోలీసు గ్రౌండ్స్‌లో ఏర్పాటు చేసిన హోలీ కార్యక్రమాల్లో జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్ స్వయంగా పాల్గొని అధికారులకు, సిబ్బందికి రంగులు పూసి హోలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ, రంగుల హోలీని ప్రశాంత వాతావరణంలో ఆనందోత్సాహాల నడుమ సహజ సిద్ధమైన రంగులతో జరుపుకోవాలని సూచించారు. బలవంతంగా రంగులు పూయడం, మద్యం సేవించి వాహనాలు నడపడం, ర్యాష్ డ్రైవింగ్ చేయడం వంటి చర్యలకు పాల్పడరాదని అన్నారు. అలాగే మద్యం సేవించి చెరువులు, కుంటలు, జలాశయాల వద్దకు వెళ్లరాదని, లోతట్టు



ప్రాంతాల్లో ప్రత్యేక జాగ్రత్తలు పాటించాలని సూచించారు.నిత్యం విధి నిర్వహణలో నిమగ్నమై ఉండే పోలీసు సిబ్బందిలో ఉత్సాహం నింపేందుకు ఈ హోలీ వేడుకలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పోలీసు అధికారులు, సిబ్బంది, జిల్లా ప్రజలు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించాలని జిల్లా ఎస్పీ సూచించారు.ఈ కార్యక్రమంలో డీసీఆర్బీ ఇన్స్పెక్టర్ రమేష్, టౌన్ ఇన్స్పెక్టర్ రాము నాయుడు, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ రెడ్డి, ఆర్ఐ లు డానియెల్, రాజశేఖర్, ఆర్మ్డ్ సిబ్బంది పాల్గొన్నారు.


# దండు-సత్యారం గ్రామం మధ్య బీటీ రోడ్డు పనులు. ప్రారంభం.



**మన మాతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా** మక్తల్ నియోజకవర్గం. దండు గ్రామం నుంచి సత్యారం వరకు బీటీ రోడ్డు నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయి. చాలా కాలంగా ఇబ్బంది పడుతున్న గ్రామ ప్రజలు కొత్త రహదారితో ఇబ్బందులు తీరనున్నాయి. ఈ రహదారి ప్రారంభంతో ప్రయాణికులకు రాకపోకలు సులభతరం కానున్నాయి. కొత్త రహదారి మంజూరు చేయడంతో దండు, సత్యారం గ్రామ ప్రజలు మంత్రి వాకిటి శ్రీహరికి కృతజ్ఞతలు తెలిపారు.

# మోడల్ స్పోర్ట్స్ స్కూల్ కిన్నెరసాని లో 5వ తరగతికి ప్రవేశాలు

**- బ్రోచర్ ను ఆవిష్కరించిన పాఠశాల హెచ్‌ఎం ఎన్ చందు**



**మన మహతి న్యూస్ పాల్వంచ** భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి రాహుల్ ఐఎఎస్ మరియు ట్రైబల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ అశోక్ గార్ల ఆదేశానుసారం ఐదవ తరగతి క్రీడా పాఠశాల ప్రవేశాల బ్రోచర్ ను బుధవారం పాల్వంచ మండలం కిన్నెరసాని మోడల్ స్పోర్ట్స్ స్కూల్ నందు ప్రధానోపాధ్యాయులు ఎం చందు పాఠశాల సిబ్బందితో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హెచ్ఎం చందు మాట్లాడుతూ.. ప్రస్తుత సంవత్సరం2026 ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో 4వ తరగతి చదువుతూ ఉండాలని, 9 నుండి 11 సంవత్సరాల మధ్య వయసుగల విద్యార్థులు ఫిజికల్ ఫిట్నెస్ పరీక్షలు ద్వారా 5వ తరగతికి ఎంపిక చేయబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ బాలసుబ్రమణ్యం పిఈటి అంజయ్య, ఆర్చర్ కోచ్ దుర్గయ్య మరియు స్టాఫ్ సెక్రటరీ ఎస్ బాలు, వార్డెన్ ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ ఎం పి.వెంకటేశ్వర్లు, స్వరూప రాణి, శంకర్, ఎం.బాలు, పద్మావతమ్మ, సతీష్ కుమార్, భగవాన్ దాస్, సుక్య, వెంకన్న పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# హోలీ పండుగను ఘనంగా జరుపుకున్న లక్ష్మీదేవిపల్లి పంచాయతీ సిబ్బంది



**మన మహతి న్యూస్ లక్ష్మీదేవి పల్లి** లక్ష్మీదేవి పల్లి మండలం లక్ష్మీదేవి పల్లి పంచాయతీ సిబ్బంది హోలీ పండుగను సంబరంగా ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా (ఏ టి ఈ సి) అలయెన్స్ ఆఫ్ టీచర్స్ అండ్ ఎంప్లాయిస్ క్లబ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు బాలునాయక్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలోలక్ష్మీదేవి పల్లి పంచాయతీ సిబ్బంది పుష్పరాజ్,సింగ్,లింగయ్య, శివ, నాగరాజు, మహాలక్ష్మి చక్రవర్తి జగ్గయ్య

# మంత్రి వాకిటి శ్రీహరి ని మర్యాదపూర్వకంగా కలిసిన అంతర్జాతీయ క్రీడాకారుడు మృత్యుంజయ సుంకర్



**మన మహతి. న్యూస్. ప్రతినిధి.** అబుదాబి లో నిర్వహించిన ఓపెన్ వరల్డ్ మాస్టర్స్ గేమ్స్--2026లో కాంపెటిటివ్ క్రికెట్స్ విభాగంలో సిల్వర్ మెడల్ సాధించిన అంతర్జాతీయ క్రీడాకారుడు మృత్యుంజయ సుంకర్ రాష్ట్ర పశుసంవర్ధక, పాడిపారిశ్రామికాభివృద్ధి, మత్స్య, యువజన సర్వీసులు, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ వేదికపై సాధించిన విజయాన్ని మంత్రికి వివరించి, వారి ఆశీర్వాదాలు తీసుకున్నారు. అలాగే ఆర్చరీ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన లెవల్-1 ఆర్చరీ కోచ్ పరీక్షలో అర్హత సాధించిన విషయాన్ని తెలియజేశారు. త్వరలో జరగనున్న లెవల్-2 కోచింగ్ పరీక్షకు ఎంపికైన విషయాన్ని కూడా వివరించారు.మంత్రి శ్రీహరి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రానికి అంతర్జాతీయ స్థాయిలో కీర్తి తీసుకువచ్చిన మృత్యుంజయ సుంకర్ ని అభినందించారు. రాష్ట్రంలోని యువ క్రీడాకారులు ఇలాంటి విజయాలను సాధించేందుకు ప్రభుత్వం అన్ని విధాలా ప్రోత్సాహం అందిస్తుందని తెలిపారు. గ్రామీణ స్థాయి నుంచి ప్రతిభను వెలికితీసి, అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లేందుకు సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు.మృత్యుంజయ సుంకర్ మాట్లాడుతూ, మంత్రి వాకిటి శ్రీహరి ప్రోత్సాహం మరింత ఉత్సాహాన్ని ఇచ్చిందని, తెలంగాణలో క్రీడల అభివృద్ధికి తన వంతు కృషి కొనసాగిస్తానని తెలిపారు.

# సేవాలాల్ మహారాజ్ చూపిన మార్గం ఆదర్శనీయం : వైరా ఎమ్మెల్యే మాళోత్ రాందాస్ నాయక్





**మన మహతి న్యూస్ లక్ష్మీదేవి పల్లి**
లక్ష్మీదేవిపల్లి మండలంలో సద్గురు సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. గిరిజన లంబాడీ సంఘాల సంయుక్త కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో లావుడియా ప్రసాద్ నాయక్ అధ్యక్షతన మార్కెట్ ప్రాంగణం నుండి రైల్వే స్టేషన్ మీదుగా ఎదురుగడ్డ వరకు లంబాడీ సంప్రదాయ నృత్యాలతో శోభాయాత్ర నిర్వహించారు. అనంతరం మహా భోగ్ భండారో కార్యక్రమం జరిగింది.ముఖ్య అతిథిగా పాల్గొన్న మాళోత్ రాందాస్ నాయక్ సేవాలాల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. దేశవ్యాప్తంగా బంజారాల ఆరాధ్య దైవం సేవాలాల్ మహారాజ్ అని, ప్రతి మండల జిల్లా కేంద్రంలో ఆలయాలు నిర్మించేందుకు కృషి చేస్తానని తెలిపారు. పార్లమెంట్ భవనంలో విగ్రహ ప్రతిష్ఠకు చర్యలు తీసుకోవాలని కోరారు.ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్ జిల్లా కేంద్రంలో సేవాలాల్ ఆలయం, బంజారా భవన్ నిర్మాణానికి ఐదు ఎకరాల స్థలం కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు.మూడ్ గణేష్, లలిత కుమారి తో పాటు మళోత్ విగ్నేష్ నాయక్, రమేష్ నాయక్, పసుపులేటి వీరబాబు, నాగ సీతారాములు, మండే వీర హనుమంతరావు, అర్జున్ రావు, లు హథీరామ్, గడ్డం శ్రీనివాస్, వీరన్న, లావూరి శ్రీనివాస్, ప్రేమ్ చంద్, భోజ్య నాయక్, దేవ్ సింగ్, బట్టు అరుణ్ నాయక్, భూక్య జయ, ధారావత్ సురేష్ నాయక్, వెంకట్ నాయక్, భారతి బలరాం నాయక్, భట్టు జుంకీలాల్, కృష్ణ, డాక్టర్ స్వప్న, లచ్చిరాం, రతన్ లాల్, కుమార్ లాల్, శంకర్, సాయి కృష్ణ, చంటి, నాగరాజు, సురేష్, దుర్గ ప్రసాద్, రమేష్ బాబు, మోహన్, నాయక్ సేవ్య, రవి రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

# దమ్మాయిగూడలో 'ప్లాన్' ఒకటే.. నిర్మాణం ఇంకొకటి : అధికారుల అండతోనే అక్రమ దందా?

**- బండ్లగూడలో యథేచ్ఛగా అదనపు అంతస్తులు**

**- మున్సిపల్ ఖజానాకు భారీ గండి**







**మన మహతి న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర సర్కిల్ (దమ్మాయిగూడ), మార్చి 04:**
దమ్మాయిగూడ మున్సిపాలిటీలో టౌన్ ప్లానింగ్ విభాగం తీరు 'అడిగేవాడు లేకపోతే.. అమ్మ మొగుడు అన్నట్లు' తయారైంది. నిబంధనలను తుంగలో తొక్కి, అనుమతులను పక్కన పెట్టి సాగుతున్న అక్రమ కట్టడాలకు దమ్మాయిగూడ, బండ్లగూడ ప్రాంతాలు అడ్డాగా మారాయి. కళ్లెదుటే అక్రమ నిర్మాణాలు జరుగుతున్నా.. టౌన్ ప్లానింగ్ అధికారులు కళ్ళు మూసుకోవడం వెనుక భారీ 'మామూళ్ల' పంపిణీ ఉందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

**అనుమతులు తుంగలో.. అక్రమాలే పునాదులుగా!**
డంపింగ్ రోడ్డుకు ఆనుకొని ఉన్న ప్రాంతంలో బరితెగింపు పరాకాష్టకు చేరింది. కేవలం స్టిల్ట్ ం 2 అంతస్తులకే అనుమతులు పొంది, నిస్సిగ్గుగా జి ం 2 ం పెంట్ హౌస్ నిర్మిస్తున్నారు. బండ్లగూడలోనూ ఇదే పరిస్థితి. అక్కడ కూడా అనుమతులకు, క్షేత్రస్థాయిలో జరుగుతున్న కట్టడాలకు పొంతనే లేకుండా పోయింది. నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాల్సిన అధికారులు, కనీసం ఆ వైపు కూడా చూడటం లేదంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చు.

**నిధుల గోల్మాల్.. పాలకుల మౌనం!**
అక్రమ కట్టడాల వల్ల మున్సిపల్ ఖజానాకు రావాల్సిన లక్షలాది రూపాయల ఆదాయానికి గండి పడుతోంది. పర్మిషన్ ఫీజులు చెల్లించకుండా, అదనపు అంతస్తుల పేరుతో కొందరు రియల్టర్లు జేబులు నింపుకుంటుంటే, వారికి టౌన్ ప్లానింగ్ సిబ్బంది వత్తాసు పలుకుతున్నారు. స్థానిక ప్రజలు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా, ఫిర్యాదులు చేసినా అధికారుల తీరులో మార్పు రాకపోవడం గమనార్హం.
"సామాన్యుడు చిన్న ఇల్లు కట్టుకుంటే నోటీసులతో విరుచుకుపడే అధికారులు, బహుళ అంతస్తులను అక్రమంగా నిర్మిస్తుంటే ఎందుకు మౌనంగా ఉంటున్నారు? ఇది ముమ్మాటికీ అవినీతి భాగస్వామ్యమే!" అని స్థానికులు నిప్పులు చెరుగుతున్నారు.

**తక్షణమే కూల్చివేతలు చేపట్టాలి!**
అనుమతులకు మించి నిర్మించిన అదనపు కట్టడాలను వెంటనే నిలిపివేసి, వాటిని కూల్చివేయాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఈ వ్యవహారంలో నిర్లక్ష్యం వహించిన అధికారులపై విచారణ జరిపించాలని, మున్సిపల్ కమిషనర్ మరియు ఉన్నతాధికారులు తక్షణమే స్పందించాలని కోరుతున్నారు. లేనిపక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరిస్తున్నారు.

# ఉపవాసాలా ద్వారా మనిషిలో నిజమైన మార్పు భయ భక్తులు జనించాలి,

**షహనాజ్ జహంగీర్ జే ఐ హెచ్ జిల్లా అధ్యక్షురాలు**



**మన మహతి న్యూస్ కొత్తగూడెం**
ఉపవాసాలా ద్వారా మనిషిలో నిజమైన మార్పు భయ భక్తులు జనించాలి , అప్పుడే ఉపవాసాల ఉద్దేశ్యం నెరవేరుతుంది అని షహనాజ్ జహంగీర్ , జమాఅతే ఇస్లామీ హింద్ భద్రాద్రి జిల్లా అధ్యక్షురాలు అన్నారు. రంజాన్ మాస ఉపవాసాల సందర్భం గా బుధవారం సాయంత్రం ఇఫ్తార్ విందు కార్యక్రమం లో ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు.ఉపవాసాలు ప్రతి సమాజంలో దైవం తప్పనిసరి చేశాడని అందుకే మనం అందరం ఏ మతం లో ఉన్నా ఉపవాసాలు పాటించడం జరుగుతుందని అన్నారు. ఉపవాసాల లక్ష్యం దైవంపట్ల భక్తితో కూడిన భయం, దైవదేశాలప్రకారం జీవించాలని ముఖ్యంగా ప్రతి వారితో మర్యాదగా ప్రవర్తించడం,బీద సాదలపట్ల సానుభూతి కల్గి సాధ్యమైనంతవరకు సహాయ సహకారాలు అందించాలని సూచించారు.పర్వీన్ ముస్తఫా జమాత్ ఏ ఇస్లామి రామవరం మహిళా అధ్యక్షురాలు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో రాణించాలని పిలుపునిచ్చారు. మహిళలు తమ దైవభక్తి తో పాటు సమాజంలో సమానత్వం సాధించాలని ఆకాంక్షించారు. రంజాన్ మాసంలో మహిళలు చేసే ఉపవాసాల వలన క్రమశిక్షణ మరియు నిబద్ధత కలుగుతాడని అన్నారు. 27 వ వార్డ్ కార్పొరేటర్ గా ఎన్నికైన మద్దాల హరిత మాట్లాడుతూ జమాతే ఇస్లామీ హింద్ రంజాన్ ఇఫ్తార్ విందు కార్యక్రమం నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. ఈ విధంగా అందరం కుల మతాల కతీతంగా కలసిమెలసి ఉండాలని అన్నారు.ఒక మంచి సమాజానికి గుర్తింపుని అన్నారు. నన్ను ఈ వార్డ్ కు కార్పొరేటర్ గా ఎన్ను కొన్నందుకు గర్వంగా ఉంది అని అందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అని అన్నారు. 24 వ వార్డ్ కార్పొరేటర్ గా ఎన్నికైన ధనలక్ష్మి మాట్లాడుతూ రంజాన్ సందర్భంగా ఇఫ్తార్ విందులో మమ్మలని ఆహ్వానించినందుకు కృతజ్ఞతలు తెలిపినారు. ఎల్లా వేళలా వార్డ్ ప్రజలకు అందు బాటులో ఉంటానని అన్నారు.హరిత,ధనలక్ష్మి కార్పొరేటర్స్ కు ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో జవేరియా, ఇష్రత్,రజియా,మహిబు, మాలిక,ఫిర్దోష్ షహెదా, సత్యమ్మ ,హాసిని,సత్యవతి, వెంకమ్మ ,సత్యమ్మ నూర్జహా, కనకతారా....మహిళలు కులమతాలకు అతీతంగా పెద్దఎత్తున మహిళలు పాల్గొన్నారు.

# సైబర్ జాగ్రుకత దివాస్--జిల్లా వ్యాప్తంగా సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాలు.

**- సైబర్ నేరాల నుండి బయటపడాలంటే అవగాహన ఒక్కటే మార్గం.**
**- సైబర్ సెక్యూరిటీ బ్యూరో డీఎస్పీ ఎన్.వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో జె.ఎన్.టి.యు లో సైబర్ మోసాలపై అవగాహన కార్యక్రమం.**








**సంగారెడ్డి,మార్చ్ 04,మన మహతి న్యూస్ :** సైబర్ నేరాల నుండి విముక్తి కల్పించడానికి తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖ ఏర్పాటు చేసిన సైబర్ సెక్యూరిటీ బ్యూరో ద్వారా సైబర్ జాగ్రుకత దివాస్, ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్ పేరుతో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తూ.. ప్రజలను చైతన్య పరచ డం జరుగుతుందని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ తెలియ జేశారు. మార్చి నెల మొదటి బుధ వారాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ రోజు తేది: 04.03.2026 నాడు సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా సైబర్ జాగ్రుకత దివాస్ పేరుతో ఆన్లైన్ మోసాల గురించి అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని, సైబర్ సెక్యూరిటీ బ్యూరో డీఎస్పీ ఎన్.వేణుగోపాల్ రెడ్డి, ఆధ్వర్యంలో జె.ఎన్.టి.యు ఇంజెనీరింగ్ కళాశాల విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగిందని అన్నారు.సైబర్ నేరాలు అనేవి ఈ రోజుల్లో ప్రతి ఒక్కరు ఎదురుకుంటున్న సమస్య అని, సైబర్ నేరాల నుండి బయటపడాలంటే అవగాహన ముఖ్యం అన్నారు. ఈజీ మనికి అలవాటు పడి, అత్యాశకు పోయి సైబర్ నేరగాళ్లు పన్నిన వలలో పడవద్దని, ఈజీ మని అంటే మోసం అని గుర్తించాలని అన్నారు. సైబర్ నేరాలకు గురిఅవుతున్న వారిలో విద్యావంతులే అధికం అని, మల్టీ లెవెల్ మార్కెటింగ్, నకిలీ ట్రేడింగ్, పార్ట్‌టైమ్ ఉద్యోగాల, ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్స్, డిజిటల్ అరెస్ట్ వంటి ఆన్లైన్ మోసాల పట్ల అవగాహ కలిగి ఉండాలని, మొదట డబ్బులు వస్తున్నట్లు ఆశ చూపించి, ఆతర్వాత ఆన్లైన్ మోసాలకు పాల్పడతారని గుర్తించాలన్నారు.
అమాయక ప్రజల బలహీనతే, సైబర్ నేరాగాళ్ల బలంగా.. వివిధ రకాల సైబర్ మోసాలకు పాల్పడుతున్నారన్నారు. ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్సీ అందుబాటులోకి వచ్చిన ఈ రోజుల్లో టెక్నాలజీని వాడుకొని మరిన్ని సైబర్ మోసాలు చేయడానికి అవకాశం ఉందని, సైబర్ నేరాల గురించి ప్రతి ఒక్కరు అవగాహన కలిగి, అప్రమత్తంగా ఉన్నప్పుడే సైబర్ నేరాలను కట్టడి చేయవచ్చు అన్నారు. డిజిటల్ అరెస్ట్ అంటే ఎవ్వరూ బయపడాల్సిన అవసరం లేదని, అసలు డిజిటల్ అరెస్ట్ ఉండదని అన్నారు. ఆన్లైన్ లో అపరిచితులతో పరిచయాలకు దూరంగా ఉండాలని, తెలియని లింక్స్, ఎపికె ఫిల్స్ ఓపెన్ చేసి మోసపోవద్దని అన్నారు. ఎవరైనా సైబర్ నేరాలకు గురి అయినట్లైతే వెంటనే (గోల్డెన్ అవర్)/48 గంటలలోపు 1930 కు కాల్ చేసి గాని, పోర్టల్ నందు కాంప్లయింట్ నమోదు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జె.ఎన్.టి.యు కళాశాల ప్రిన్సిపల్, సిబ్బంది, ఐ4జ సిబ్బంది, కళాశాల యువత తదితరులు పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలందరికీ హోలీ పండుగ శుభాకాంక్షలు

**- బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్**



**శేరిలింగంపల్లి మన మహతి న్యూస్ మార్చ్ 4:** మసీద్ బండ కార్యాలయంలో మియాపూర్, హఫీజ్ పేట్ డివిజన్ల నాయకులు మరియు మసీద్ బండ గ్రామ మహిళలు , జిహెచ్ఎంసి కార్మికులతో హోలీ పండుగ సంబరాలు జరుపుకున్న బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటేస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్.ఈ సందర్భంగా మాట్లాడుతూ వసంత రుతువుకు స్వాగతం పలికే రంగుల సంబరమే హోలీ పండుగ అని. చెడుపై గెలిచిన మంచికి సంకేతమని. సమత, మమతలకు చిహ్నంగా, పేదా పెద్ద తారతమ్యాలు లేకుండా, కులమత భేదాలు లేకుండా రంగుల్లో అంతా కలిసి పోయి ఆనందాలను పంచుకునే పండుగే హోలీ అని తెలుపుతూ, ఈ హోలీ తెలంగాణ రాష్ట్ర మరియు శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలందరి జీవితాల్లో సుఖశాంతులు, ఐశ్వర్యం మరియు సంతోషాన్ని తీసుకురావాలని కోరుకుంటూ ప్రతి ఒక్కరికి హోలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రమణయ్య, సత్య నారాయణ రాజు, గణేష్, విష్ణు దత్, రాజు ముదిరాజ్, దేవేందర్ రావు, శ్రీను, శ్రీనివాస్ యాదవ్, రాము,అమర్నాథ్ రెడ్డి, కమలేష్ , నరేష్ పాల్గొన్నారు.

# భారతి నగర్ లో హోలీ వేడుకలు





**శేరిలింగంపల్లి : మన మహతి న్యూస్ మార్చి 4** భారతీ నగర్ డివిజన్లోని ఎంఐజి విద్యుత్ నగర్ కాలనీలో ఈ పార్క్, జై మాత గ్రౌండ్లో ఎం సురేందర్ టీం నిర్వహించిన హోలీ మహోత్సవం కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు కంజర్ల కృష్ణమూర్తి పాల్గొన్నారు. కార్యక్రమంలో మధు, శ్రీకాంత్ మరియు అధిక సంఖ్యలో కాలనీ వాసులు పాల్గొనీ ఒకరిపైకరురంగులు చల్లుకొని ఆనందంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కంజర్ల కృష్ణమూర్తి హోలీ మహోత్సవం ఘనంగా నిర్వహించిన సురేందర్ మరియు టీం వారిని అభినందించారు. మరియు రంగుల పండుగను పిల్లలు పెద్దలు అందరూ కలిసి జాగ్రత్తగా జరుపుకోవాలని కోరారు.భారతి నగర్ డివిజన్లోని ఎల్ఐజీ కాలనీలో భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా ఆధ్వర్యంలో నిర్వహించిన హోలీ పండుగలో గీత, శైలజ, బసమ్మ ,రాజేశ్వరి, మల్లేశ్వరి, లక్ష్మి, మధు ,కవిత తదితర కాలనీవాసులు కలిసి హోలీ పండుగను ఘనంగా జరుపుకన్నారు.

# ఐటిడిఎ భద్రాచలం ఆధ్వర్యంలో క్రీడా పాఠశాలల 5వ తరగతి ప్రవేశాల బ్రోచర్ ఆవిష్కరణ..

**- ఆవిష్కరించిన ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి రాహుల్ ఐఎఎస్**
**- డిప్యూటీ డైరెక్టర్ అశోక్**



**మన మహతి న్యూస్ భద్రాచలం** ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి బి రాహుల్ ఐఎఎస్ బుధవారం తన ఛాంబర్లో క్రీడా పాఠశాలల 5వ తరగతి ప్రవేశాల బ్రోచర్‌ను డిప్యూటీ డైరెక్టర్ అశోక్‌తో కలి సి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దా రిద్ర రేఖకు దిగువనున్న గిరిజన బాలబాలికలకు 2026 విద్యా సంవత్సరానికి గాను ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలల్లో నాలుగో తరగతి చదువుతున్న, 9 నుండి 11 సంవత్సరాల మధ్య వయస్సు గల విద్యార్థులను ఫిజికల్ పరీక్షల ద్వారా ఎంపిక చేసి ఐదవ తరగతిలో ప్రవేశం కల్పిస్తామని తెలిపారు.ఐటిడిఎ భద్రాచలం పరిధిలోని కిన్నెరసాని క్రీడా పాఠశాల (బాలురు)లో 40 సీట్లు, కచనపల్లి క్రీడా పాఠశాల (బాలికలు)లో 40 సీట్లు కేటాయించినట్లు వెల్లడించారు. ఎంపికైన విద్యార్థులకు ఉచిత స్పోర్ట్స్ కిట్లు, ట్రాక్ సూట్లు, షూస్, ప్రత్యేక పోషకాహారం అందించబడుతుందని తెలిపారు. ప్రతిరోజూ గుడ్డు, పండు, రాత్రి భోజనంలో చికెన్ కర్రీ, చపాతి, క్యారెట్, కీర, దోస, బీట్ రూట్, వారానికి రెండుసార్లు మటన్ వంటివి మెనూలో ఉంటా యని చెప్పారు.ప్రతిరోజు ఉదయం 5.30 నుంచి 8.00 వరకు గ్రౌండ్ యాక్టివిటీ, ఉదయం 9.45 నుంచి మధ్యాహ్నం 3.30 వరకు తరగతులు, సాయంత్రం స్నాక్స్ అనంతరం 4.00 నుంచి 6.00 వరకు మళ్లీ క్రీడాభ్యాసం, రాత్రి 7.30 నుంచి 9.30 వరకు సూపర్వైజర్ స్టడీ నిర్వహిస్తామని తెలిపారు. క్రీడలతో పాటు విద్యాపై కూడా ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని, ప్రభుత్వ ఉద్యోగాల్లో 2 శాతం క్రీడా కోటా ఉందని పేర్కొన్నారు. కిన్నెరసాని, కచనపల్లి క్రీడా పాఠశాలల నుండి ఆర్చరీ, అథ్లెటిక్స్, కబడ్డీ, వాలీబాల్ క్రీడల్లో 50 మందికి పైగా విద్యార్థులు జాతీయ స్థాయికి ఎంపికైనట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో క్రీడల అధికారి బొల్లి గోపాలరావు, ఏఎస్‌వోఎస్ నాగేశ్వరరావు, కొమరం వెంకటనారాయణ, బండ రాంబాబు, పీడీలు ఎస్. బాలసుబ్రమణ్యం, రాంబాబు, ముత్తయ్య పాల్గొన్నారు

# సంగారెడ్డి లో టీ పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి హోలీ సంబురాలు.

**- సంగారెడ్డి రాంనగర్ లో ఘనంగా హోలీ సంబురాలు.**
**- మూడు గంటల పాటు డాన్స్ చేస్తూ కార్యకర్తలు, అభిమానుల్లో జోష్ నింపిన జగన్న.**











**:సంగారెడ్డి,మార్చ్ 04,మన మహతి న్యూస్ :** “ఐ ఆమ్ ఏ డిస్కో డాన్సర్” అంటూ అలనాటి మధుర గీతాలకు అనుగుణంగా టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి హోలీ వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ హోలీ వేడుక లో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొని స్టెప్పులు వేస్తూ సందడి చేశారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు సుమారు మూడు గంటల పాటు నిరంతరాయంగా కొనసాగిన ఈ హోలీ వేడుకలు పార్టీ శ్రేణుల్లో పండుగ వాతావరణాన్ని నింపాయి. డప్పు చప్పుళ్లు, సినిమా, జానపద గేయాలకు అనుగుణంగా స్టెప్పులు వేస్తూ ఔరా అనిపించారు. తన ఆట పాటలతో రాంనగర్ కమాన్ వద్ద జగ్గన్న కనులవిందు చేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోపాజీ అనంత కిషన్, కాంగ్రెస్ పార్టీ సంగారెడ్డి నియోజకవర్గ ఇన్చార్జి జూలకంటి ఆంజనేయులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కూన సంతోష్, పార్టీ సంగారెడ్డి టౌన్ ప్రెసిడెంట్ జార్జ్ మాథ్యూస్, కిరణ్ గౌడ్, పలువురు కౌన్సిలర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# భూక్య సరిత విక్రమ్ సింగ్ 25 వ సిల్వర్ జూబ్లీ కు హాజరై పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపిన లంబాడీల లైవ్ ఐక్యవేదిక ఉమ్మడి జిల్లా అధ్యక్షులు లావుడియా పల్లవి రాజు నాయక్.




**హనుమకొండ జిల్లా 4 న్యూస్** హనుమకొండ జిల్లా గుండ్ల సింగారం లో 25వ సిల్వర్ జూబ్లీ వివాహ వార్షికోత్సవం నిర్వహిస్తున్న భూక్య సరిత విక్రమ్ సింగ్ దంపతులకు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపిన బంధుమిత్రులు. సిల్వర్ జూబ్లీ కి హాజరై శుభాకాంక్షలు తెలిపి గిఫ్ట్ ఇచ్చిన లంబాడా లైవ్ ఐక్యవేదిక ఉమ్మడి జిల్లా అధ్యక్షులు లావుడియా పల్లవి రాజు నాయక్, జీవన శ్రీ, మాన్ సింగ్ రాథోడ్, సోను, సుశీల్, ఏడి మంజుల రాజు నాయక్, మాలతి భద్రా సింగ్ , మాధవి రవి, మౌనిక మురళి, మమత గణపతి, వనిత రవినాథ్, మానస రవి, విమల జట్ మాల్, విమల తేజ, విజయ్, వెంకట్ రామ్ , రవి,మొదలైన వారు సిల్వర్ జూబ్లీ సరితా విక్రమ్ సింగ్ పెళ్లి రోజు వేడుకలలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించడం జరిగింది

# ఇఫ్తార్ మాదిరిగా హిందువులకు ప్రత్యేక కార్యక్రమాలేవి



**హైదరాబాద్, మార్చి 4:** హిందు పండుగలు, ముస్లింల పండుగల మధ్య తెలంగాణ ప్రభుత్వం తేడాలు ఎందుకు చూపిస్తోందని గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ (మీూా ఝయిఝ వాఆఅస్త్రష్ట) ప్రశ్నించారు. ఈ మేరకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. ముస్లింలకు ఇఫ్తార్ ఇచ్చినట్లుగానే హిందువుల కోసం ప్రత్యేక వేడుకలు చేసేలా కాంగ్రెస్ సర్కార్ ప్రకటన చేసేలా చూడాలని కోరారు. రంజాన్ కోసం ఇఫ్తార్ మాదిరిగా హిందువుల కోసం నవరాత్రి వేడుకలకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని డిమాండ్ చేశారు. ముస్లింల ఓట్ల కోసం ఇఫ్తార్ వేడుకలను చేసే నేతలకు హిందువుల ఓట్లు అవసరం లేదా అని ప్రశ్నించారు. ముస్లింల ఓట్ల గురించి టోపీ పెట్టుకొనే రాజకీయ పార్టీలకు హిందువులు బుద్ధి చెప్పాలని ఎమ్మెల్యే రాజాసింగ్ సూచించారు.

# మంత్రి వివేక్ నన్ను చంపుతారేమోనని అనుమానం – బెయిల్‌పై విడుదలైన బాల్క సుమన్

**ఆదిలాబాద్, మార్చి 4: :** మంచిర్యాల జిల్లా కలెక్టర్, డీసీపీ, సీఐ, ఎస్సైలు సహా రెవెన్యూ అధికారులు మంత్రి వివేక్ వెంకటస్వామి విశాఖ కంపెనీ ఉద్యోగులుగా మారిపోయారని మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ విమర్శించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధనలను ఇప్పటికైనా పాటించి క్యాతన్‌పల్లి మున్సిపల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నికను పారదర్శకంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. జైలులో తనని తీవ్ర ఇబ్బందులకు గురి చేశారని, జైలు నుంచి బయటకు రాకుండా అనేక కుట్రలు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తనని వేధించిన మంత్రి వివేక్‌ను ప్రేమిస్తూనే ఉంటానని, వివేక్ తనని చంపుతారేమోనని అనుమానంగా ఉందని వెల్లడించారు. ఆదిలాబాద్ జిల్లా జైలులో 14 రోజుల పాటు రిమాండ్‌లో ఉన్న ఆయన ఈరోజు ఉదయం విడుదల అయ్యారు. మున్సిపల్ ఛైర్మన్ ఎన్నిక జరిగే తరుణంలో : గత నెలలో మున్సిపల్ ఫలితాల అనంతరం క్యాతన్?పల్లి మొత్తం 22 స్థానాలకు బీఆర్ఎస్, సీపీఐలు కలిసి 14 దక్కించుకోగా 7 స్థానాల్లో కాంగ్రెస్ గెలిచింది. దీంతో మున్సిపల్ ఎన్నిక నిర్వహించే తరుణంలో జరిగిన ఘర్షణలో సుమన్?పై పోలీసులు కేసు నమోదు చేశారు. దీంతో కోర్టు ఆయనకు 14 రోజుల రిమాండ్ విధించింది. పలు రకాలుగా లాయర్లు బెయిల్? కోసం ప్రయత్నించగా ఈరోజు సుమన్ విడుదలయ్యారు. ఆయనతో పాటు బీఆర్?ఎస్? పార్టీకి చెందిన మరో ముగ్గురు నేతలు మూల రాజిరెడ్డి, దోమకొండ అనిల్, రామగిరి లక్ష్మణ్ కూడా బెయిల్‌పై విడులయ్యారు. బయటకు రాకుండా కుట్రలు : ఈ సందర్భంలో మాజీ మంత్రి జోగు రామన్న బీఆర్ఎస్ నేతలు భారీ సంఖ్యలో వచ్చ జైలు నుంచి విడుదలైన బాల్క సుమన్‌కు పూలు చల్లుతూ ఘన స్వాగతం పలికారు. దీంతో జైలు పరిసరాల్లో పోలీసు శాఖ గట్టి బందోబస్తు ఏర్పాటు చేసింది. క్యాతన్‌పల్లి మున్సిపల్ ఎన్నికల్లో సంపూర్ణ ఆధిక్యత కలిగిన బీఆర్ఎస్‌కు పాలకవర్గం పగ్గాలు దక్కకుండా మంత్రి వివేక్ సూచనలకు అనుగుణంగా మంచిర్యాల జిల్లా అధికార యంత్రాంగం మొత్తం సహకరించిందని సుమన్ మండిపడ్డారు.



ఈరోజు తన చిన్నకుమారుడి జన్మదినం ఉన్నందున తనను జైలు నుంచి బయటకు రాకుండా వేర్వేరు కేసులను తెరపైకి తెచ్చి అడ్డుకునే ప్రయత్నం చేశారని ఆరోపించారు. హోలీ రోజు తన కుటుంబం కార్యకర్తలతో కలిసి గడపకుండా ఉండేందుకు కుట్రలు చేశారన్నారు."మా కౌన్సిలర్లను ప్రలోభ పెట్టి మున్సి పాలిటీని దక్కించుకోవాలని చూశారు. నేనుంటే అది సాధ్యం కాలేదని నన్ను జైల్లో పెట్టి క్యాతన్‌పల్లి మున్సిపల్ ఛైర్మన్ పదవి వశపరచుకోవాలని మంత్రి వివేక్ వెంకటస్వామి చూ శారు. అయినా కూడా మా కార్యకర్తలు బలంగా, మొండిగా నిలబడ్డారు. ఇప్పటికైనా సీఎం రేవం త్ రెడ్డి, మంత్రి వివేక్?లు ప్రజా తీర్పును గౌరవించి అర్థం చేసుకోవాలని కోరుతున్నా. రాజ కీయాల్లో వివిధ పార్టీల్లో వ్యక్తులు ఉండటం సహజం. రాజకీయ వైరుధ్యాలుగానే చూడాలి తప్ప వ్యక్తిగతంగా చూడకూడదు. నేను ఎప్పుడు ఎవరితోనూ వ్యక్తిగత శత్రుత్వాలు పెట్టుకోలేదు. కానీ ఈరోజు సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి వివేక్ ప్రతిపక్షంలో ఉన్న పార్టీ నాయకులను శత్రువులుగా చూస్తున్నారు. నేను పదేళ్లలో ఒక్కరిని జైలుకు పంపలేదు" –బాల్క సుమన్, మాజీ ఎమ్మెల్యే

# నిప్పు రవ్వతో చెలరేగిన మంటలు – బాచుపల్లిలో 33

**హైదరాబాద్ :** బాచుపల్లిలో మంగళవారం రాత్రి భారీ అగ్నిప్రమాదం సంభవించింది. నిజాంపేట్ వద్ద ట్రాన్స్‌ఫార్మర్ నుంచి చెలరేగిన ఓ నిప్పు రవ్వ దాదాపు 30కి పైగా కుటుంబాల భవిష్యత్తును బుగ్గిపాలు చేసింది. స్థానికుల కథనం ప్రకారం మొదటగా ట్రాన్స్‌ఫార్మర్ నుంచి నిప్పు రవ్వ ఏర్పండి అది క్రమంగా మంటగా మారి దగ్గరలోని ఫర్నీచర్ షాప్‌కు అంటుకుంది. అనంతరం పక్కనే ఉన్న మరిన్ని దుకాణాలకు వేగంగా వ్యాపించింది. 33 ఫర్నీచర్ దుకాణాలకు తీవ్ర నష్టం : సోఫాలు మండే స్వభావం ఉన్న వస్తువులకు మంటలు అంటుకుని ఇంకా ఎక్కువగా చేలరేగింది. ఈ ప్రమాదం కారణంగా ఏకంగా 33 ఫర్నీచర్ దుకాణాలు కాలిబూడిదయ్యాయి. ఆ ప్రాంతంలో మొత్తం 43 తాత్కాలిక దుకాణాలు ఉన్న ట్లు చెబుతున్నారు. ఈ ప్రమాదంలో పలు ద్విచక్రవాహనాలు, సామగ్రి, డబ్బు, బంగారు ఆభరణాలు అగ్నికి ఆహుతి అయ్యాయి."ఈ అగ్నిప్రమాదంలో ఫర్నీచర్ షాప్స్ కాలిపోయాయి. రోడ్డు పక్కన ఫర్నీచర్ దుకాణాలు పెట్టుకుని తయారు చేస్తుంటారు. షెడ్డు వేసుకుని ఫర్నీచర్ వ్యాపారం చేస్తుంటారు. ప్రమాదం ధాటికి అవి కూడా కూలిపోయాయి. వాటి కింద కూడా కొన్ని మంటలు ఉన్నాయి. ఈ ప్రమాదంలో ఎటువంటి ప్రాణ నష్టం జరగలేదు. ఎవరికీ గాయాలు కాలేదు. కేవలం ఆస్తి నష్టం జరిగింది. ఈ సమ్మర్‌లో వాళ్లు షాప్స్‌కు మధ్యన కొంత గ్యాప మెయింటెన్ చేయాలి. అగ్నిమాపక సాధనాలు కూడా పెట్టుకోవాలి " –శ్రీనివాస్, కూకట్‌పల్లి ఏడీఎఫ్‌వోమంటల్లో షాపులను చూసి బోరున విలపించిన నిర్వాహకులు : ఒక్కో ఫర్నీచర్ షాప్‌లో సుమారు రూ. 30 లక్షల విలువైన సామగ్రి ఉంటుందని దుకాణాల నిర్వాహకులు చెబుతున్నారు. సోఫాలు, బెడ్లు, కుర్చీలు, కిటికీలు, తలుపులు, ఇతర కలప వస్తువులు కూడా బాడిదయ్యాయి. కళ్ల ముందే కాలిపోతున్న విలువైన ఆస్తులను కాపా డుకోలేక నిర్వాహకులు బోరున విలపించిన తీరు చూసిన వారిని



కంటతడి పెట్టిస్తుంది. మంగళవారం రాత్రి పదిన్నర తర్వాత ఈ ప్రమాదం అకస్మాత్తుగా సంభవించింది. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది వెంటనే ఘటనాస్థలికి చేరుకుని ఆరు ఫైరింజన్లతో మంటలు అదుపు చేశారు. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం జరగకపోడవంతో అందరూ ఊపిరిపీల్చుకున్నారు."స్టార్టింగ్ షాప్ నుంచి మూడో షాప్ దగ్గర కరెంట్ స్తంభం ఉంది. అక్కడి నుంచి నిప్పు రవ్వ పడినట్లు తెలిసింది. నా భార్య చెప్పింది. క్షణాల్లోనే మంటలు మొత్తం వేగంగా వ్యాపించాయి. మొత్తం కాలిపోతుంటే నా భార్య ఏడుస్తూ బయటకు పరుగెత్తింది. మొత్తం 43 షాపుల్లో 33 పూర్తిగా కాలిపోయాయి. వాటిలో ఒక్కో దాంట్లో రూ. 30 లక్షల విలువైన సామాగ్రి ఉంటుంది. కొన్ని షాపుల్లో ఇంకా ఎక్కువగా కూడా ఉండే అవకాశం ఉంది" –దుకాణదారుడు"మాకున్నది ఒకటే షాపు. తగలబడిపోతుందని కట్టుబట్టలతో బయటికి వచ్చాం. అన్నీ షాపుల్లో ఎన్ని కాలిపోయాయో ఏమో తెలియదు. కరెంటు వల్లే ఈ ప్రమాదం జరిగింది" –స్థానికురాలు

# హైదరాబాద్ మియాపూర్‌లో డ్రగ్స్ కలకలం



**హైదరాబాద్, మార్చి 4:** మియాపూర్‌లో మరోసారి డ్రగ్స్ కలకలం రేపింది. డ్రగ్స్ విక్రయిస్తున్న ముగ్గురు సాఫ్ట్‌వేర్ యువకులను మియాపూర్ పోలీసులు అరెస్ట్ చేశారు. సాఫ్ట్‌వేర్ ఉద్యోగులను లక్ష్యంగా చేసుకుని డ్రగ్స్ విక్రయాలు జరుగుతున్నట్లు సమాచారం అందడంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. పక్కా సమాచారంతో దాడులు నిర్వహించగా.. ముగ్గురు సాఫ్ట్‌వేర్ యువకులను పోలీసులు అరెస్టు చేశారు. వీరిలో డ్రగ్ పెడ్లర్ హనుమంతుతో పాటు డ్రగ్స్ వినియోగిస్తున్న మహేష్, ఆదర్శ్‌లను అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి సుమారు 12.6 గ్రాముల ఎమ్‌డీఎమ్ఏ డ్రగ్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ డ్రగ్ మార్కెట్ విలువ దాదాపు 1.5 లక్షల రూపాయలుగా అంచనా. దర్యాప్తులో ఈ ముఠా నైజీరియన్‌ల నుంచి డ్రగ్స్ కొనుగోలు చేసి.. బెంగళూరు నుంచి హైదరాబాద్‌కు తరలించి సాఫ్ట్‌వేర్ ఉద్యోగులకు విక్రయిస్తున్నట్లు తేలింది. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# కొండా మురళీ మరోసారి వివాదాస్పద వ్యాఖ్యలు



**వరంగల్, మార్చి :** మాజీ ఎమ్మెల్సీ, తెలంగాణ మంత్రి కొండా సురేఖ భర్త కొండా మురళీ మరోసారి వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. పరకాల తమ అడ్డా...వచ్చే ఎన్నికల్లో పరకాల నుంచే కొండా సురేఖ పోటీ చేస్తుందని స్పష్టం చేశారు. (బుధవారం) గీసుగొండ మండలం కొమ్మాల లక్ష్మీనంసింహస్వామి జాతరలో కొండా మురళీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. వరంగల్ వేదికగా మురళీ మీడియాతో మాట్లాడారు. తన బిడ్డా కొండా సుస్మిత ఎవరినైనా ఎదిరిస్తుందని చెప్పు ొచ్చారు. తనకన్నా కొండా సుస్మిత ధైర్యవంతురాలని తెలిపారు. కార్యకర్తలకు సమస్య వస్తే ఎవర్నీ వదిలిపెట్టదని అన్నారు. ఎంతటివారినైనా ధైర్యంగా ఎదుర్కొంటుందని కొండా మురళీ పేర్కొన్నారు.

# కోట్లు వెచ్చించి భవనాల నిర్మాణం వినియోగంలోకి తేవడంలో అధికారుల జాప్యం

**హైదరాబాద్ :** ప్రభుత్వ కార్యాలయాలన్నింటినీ సొంత భవనాల్లోకి మార్చాలని ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిన విషయం తెలి సిందే. వేలల్లో, లక్షల్లో చెల్లిస్తున్న అద్దెలను ఆదా చేయడం అం దులోని దీని ప్రధాన ఉద్దేశం. కానీ వనపర్తి జిల్లాలో కోట్లు వెచ్చి ంచి ప్రారంభించిన భవనాలను మాత్రం ఇప్పటికీ విని యోగంలోకి తీసుకురాకుండా అధికారులు తీవ్రమైన కాల యాపన చేస్తున్నారు. సమీకృత కూరగాయలు, మాంసం మార్కె ట్, ఉర్ధూఘర్, షాదీ ఖానా, టౌన్ హాల్ లాంటివి గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పూర్తైనా అవి ఇప్పటికీ మిగిలిపోతున్నాయి. వనపర్తి జిల్లా కేం ద్రంలోని సమీకృత కూరగాయలు, మాంసం మార్కెట్‌కు సంబ ంధించిన నిర్మాణం దాదాపు రెండున్నరేళ్లలో పూర్తైంది. ఇప్పటికీ సమీకృత మార్కెట్‌ను వినియోగంలోకి తీసుకురాలేదు. గ్రౌండ్ ఫ్లోర్, ఫస్ట్ ఫ్లోర్ కలిపి అద్దెకు భారీ మొత్తంలో 81 దుకాణాల ఏర్పాటుకు సామర్థ్యం ఉంది. వాటికి అద్దెలు నిర్ణయించి టెండర్లు కూడా పిలిచారు. సుమారు 450 మంది పేర్లు నమోదు చేసు కున్నా, తీసుకోవడానికి మాత్రం ఎవరూ ముందుకు రావడం లేదు. విస్తీర్ణాన్ని బట్టి రూ. 3 వేల నుంచి నుంచి మొదలుకొని ఏడువేల వరకు అద్దెలు నిర్ణయించినా ఆ అద్దెలతో దుకాణాలు నడిపేందుకు ఎవరూ ఆసక్తి చూపడం లేదు. అద్దెలు తగ్గించాలని



ప్రభుత్వానికి నివేదించినట్లు వ్యవసాయ మార్కెట్ కమిటి చెబుతోంది. "కిరాయి ఎక్కువగా ఉండటంతో ప్రజలు వాటిని తీసుకోవడానికి ప్రజలు సుముఖంగా లేరు. కింద ఉండే షాపులకు 3 వేలు, పైన ఉండే దుకాణాలకు 2 వేలు, బాంక్వెట్ హాల్?కు ఒక రూ. 30 వేల నుంచి రూ. 40 వేల వరకు అద్దె ప్రాతిపదికన ఇవ్వాలని 5 నెలల క్రితమే తీర్మానం చేసి ప్రభుత్వానికి పంపించాం. దీనిపై సరైన నిర్ణయం తీసుకుంటామని మంత్రి గారు కూడా హామీ ఇచ్చారు" –శ్రీనివాస్ గౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటి ఛైర్మన్‌బీఆర్?ఎస్? ప్రభుత్వ హయాంలో పూర్తి చేసిన షాధీ ఖానా రూ. 2 కోట్ల 80 లక్షలు వెచ్చించి సకల సదుపాయాలతో నిర్మించారు. వినియోగంలోకి మాత్రం తీసుకురాలేదు. దీంతో షాదీ ఖానా అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారింది. తలుపులు, నల్లాలు, ఇతర నిర్మాణ సామాగ్రిని అగంతకులు ఎత్తుకెళుతున్నారు. బయట ఫంక్షన్ హాళ్లలో వివాహాలు చేసుకోవాలంటే చిన్న హాలుకైనా వేలల్లో అద్దెలు చెల్లించాల్సి ఉంటుంది. నిరుపేదలు పెళ్లిళ్లు, ఇతర శుభకార్యాలు చేసుకోవడానికి వీలుగా ఆ భవనాన్ని అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను కోరుతున్నారు. తాళాలు వేసి అలంకార ప్రాయంగా : వనపర్తి పట్టణం నడిబొడ్డున రూ. 5.75 కోట్లతో గతంలోనే టౌన్ హాల్ నిర్మాణం పూర్తైంది. వనపర్తి అంటేనే అనేక కళలకు, కళాకారులకు పెట్టిన పేరు. అలాంటి వాళ్లు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిం చుకోవడానికి, ప్రభుత్వ, ప్రైవేటు కార్యక్రమాల నిర్వాహణకు వీలుగా పట్టణ ప్రజలకు అందుబాటులో ఓ భవన నిర్మాణం చేపట్టారు. పట్టణంలో వాహనాల రద్దీని తగ్గించేందుకు బైపాస్ నిర్మాణం, ఐటీ పరిశ్రమల్ని ప్రోత్సహించి ఉద్యోగాలు కల్పించేందుకు ఐటీ పార్కు, పాలిటెక్నిక్ కళశాల భవనాల ఆధునీకరణ, నూతన భవనాల నిర్మాణం ఇలా చాలా పనులు గత ప్రభుత్వ హయాంలో మంజూరైనా ఇప్పటికీ పనులు మాత్రం ప్రారంభం కాలేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజాప్రయోజనాల దృష్ట్యా కోట్లు రూపాయలు ఖర్చుపెట్టి నిర్మించిన భవనాలను వితీసుకురోవాలని స్థానిక ప్రజలు కోరుతన్నారు. ఇప్పటికైనా ఆ దిశగా అడుగులు పడతాయా లేదా అనేది వేచి చూడాల్సిందే.

# చేనేత సమస్యలను పరిష్కరించాలి



**భూదాన్ పోచంపల్లి, మార్చి 04 :** చేనేత సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని భూదాన్ పోచంపల్లి మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేశ్వర్లు కోరారు. బుధవారం భూదాన్ పోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని మార్కండేయ నగర్‌లో ఓ ప్రైవేట్ కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను మున్సిపల్ చైర్మన్ శాలువాతో సత్కరించారు. అనంతరం మాట్లాడుతూ.. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మునుగోడు, భువనగిరి, ఆలేరు, నల్లగొండ ప్రాంతాల్లో చేనేత కార్మికులు అధికంగా ఉన్నారని తెలిపారు. చేనేత భరోసా ఇప్పించాలని, చేనేత సొసైటీలకు రుణమాఫీ చేయించాలని కోరారు. చేనేత సంఘాలను బలోపేతం చేస్తే కార్మికులకు ఉపాధి కలిగి మేలు జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కొయ్యడ రజిని శ్రీనివాస్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు సామ మధుసూదన్ రెడ్డి, మర్రి నరసింహారెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు భారత లవ కుమార్, పోచంపల్లి చేనేత సహకార సంఘం అధ్యక్షుడు భారత వాసుదేవ్, తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం ఉపాధ్యక్షుడు గడ్డం వెంకటేశ్, చేనేత కార్మిక సంఘం అధ్యక్షుడు అంకం పాండు, నాయకులు తడక గౌరీ శంకర్, గంజి కూరపాటి బాబు, రుద్ర సూర్యప్రకాష్, జోగు శ్రీను, కొంగరి ప్రకాష్, మెరుగు శశికళ పాల్గొన్నారు.

# కర్ల రాజేశ్ మృతిపై విచారణ జాప్యం

**నీలగిరి, మార్చి 04 :** పోలీస్ లాకప్ డెత్ లో మరణించిన కర్ల రాజేశ్ మృతిపై కొనసాగుతున్న విచారణలో జాప్యం జరుగుతుందని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఆవేదన వ్యక్తం చేశారు. బుధ్ వారం నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, విచారణ అధికారి, డీఎస్పీ జి.రవిని ఆయన కలిశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. విచారణ అధికారిగా బాధ్యతలు చేపట్టి రెండు నెలలు అవుతున్నా రాజేశ్ కేసు విచారణలో ఎలాంటి పురోగతి లేదన్నారు. జాతీయ ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఒత్తిడి మేరకే రీ పోస్టుమార్టం జరిగిందన్నారు. ఇక దాని రిపోర్టు ఎప్పుడు వస్తుందో కూడా తెలియదన్నారు. ఇప్పటికైనా అధికారులు కేసు విచారణ వేగంగా పూర్తి చేసి బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. వచ్చే ఆదివారం వరకు పూర్తిస్థాయి విచా రణ చేస్తామని ఈ సందర్భంగా ఎస్పీ తెలిపారని కృష్ణ మాదిగ వెల్లడించారు.



అయితే విచారణ ఆల స్యం చేస్తే వదిలేస్తారని డిపార్ట్‌మెంట్ అధికారులు అనుకుంటే అది పొరపాటేనని, సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అంతే కాకుండా విచారణ చేసే అధికారులు నల్లగొ ండ జిల్లాలో ఉన్నారు కావునా ఆ ఉద్యమాన్ని ఇక్కడ కూడా నిర్వహిస్తామని ప్రకటించారు. అందుకే నాలుగు రోజులు ఎదురు చూసి సోమవారం తర్వాత ఉద్యమాన్ని మరింత పటిష్టంగా నిర్వహిస్తామని ఆయ న తెలిపారు. రాజ్యసభలో కూడా ఇద్దరు మాదిగలకు అవకాశం కల్పిం చాలన్నారు. రాజ్యసభ సీటు మాదిగలకే ఇవ్వాలిప్రస్తుతం తెలంగాణ రాష్ట్రం నుండి భర్తీ చేయనున్న రాజ్యసభ సభ్యుల ఎంపికలో మాదిగలకు ఒక సీటు కేటాయించాలని పార్లమెంట్ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, సీఎం రేవంత్ రెడ్డిని ఆయన కోరారు.

# బియ్యం కోసం క్యూ లైన్ల తిప్పలు తప్పినట్టే

**హైదరాబాద్ :**తెలంగాణలోని కోటి మందికి పైగా ఉన్న రేషన్ కార్డుదారులకు ప్రభుత్వం అదిరిపోయే శుభవార్త చెప్పింది. ఎండలు ముదురుతున్న వేళ, పేద ప్రజలు ప్రతి నెలా రేషన్ షాపుల ముందు గంటల తరబడి క్యూలో నిలబడి ఇబ్బంది పడకూడదని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కీలక నిర్ణయం తీసుకున్నాయి. ఏప్రిల్, మే, జూన్ నెలలకు సంబంధించిన రేషన్ బియ్యాన్ని ఒకేసారి ఏప్రిల్ నెలలోనే పంపిణీ చేయాలని నిర్ణయించారు. దీనివల్ల వేసవి తాపం నుంచి ప్రజలకు పెద్ద ఉపశమనం లభించనుంది. తెలంగాణలో ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి వ్యక్తికి 6 కిలోల చొప్పున నాణ్యమైన సన్నబియ్యాన్ని అందిస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పుడు మూడు నెలల కోటా ఒకేసారి ఇవ్వనుండటంతో, కార్డులో ఉన్న ప్రతి ఒక్కరికీ 18 కిలోల బియ్యం అందుతాయి. ఉదాహరణకు, ఒక



ఇంట్లో నలుగురు సభ్యులు ఉంటే, ఆ కుటుంబానికి ఏకంగా 72 కిలోల సన్నబియ్యం ఒకేసారి వస్తాయి. దీనివల్ల వేసవి సెలవులకు ఊర్లకు వెళ్లే వారికి లేదా ఎండ తీవ్రత వల్ల బయటకు రాలేని వారికి బియ్యం నిల్వల విషయంలో ఎటువంటి ధీమా ఉంటుంది. దీనివల్ల సర్వర్ సమస్యలు వచ్చి పంపిణీ ఆలస్యం అయ్యే అవకాశం ఉంది. ఈ ఇబ్బందులు కలగకుండా సాఫ్ట్‌వేర్‌ను అప్‌డేట్ చేసే పనిలో పౌర సరఫరాల శాఖ నిమగ్నమైంది. త్వరలోనే ఈ పంపిణీకి సంబంధించిన పూర్తి వివరాలను, తేదీలను ప్రభుత్వం అధికారికంగా ప్రకటించనుంది. ఏప్రిల్ నెలలోనే మూడు నెలల బియ్యం చేతికి వస్తుండటంతో పేద కుటుంబాల్లో సంతోషం వ్యక్తమవుతోంది. రవాణా ఖర్చులు తగ్గడంతో పాటు, లబ్ధిదారులకు పదే పదే షాపుల చుట్టూ తిరిగే పని తప్పుతుంది.

Printed, Published & Owned by Boda prakash s/o krishna h.no 3-2 satyanarayana puram Edulapuram khammam rural Telanagana 507003 , Printed at Maddineni Nageshwara Rao , H.NO 1-17-18 , Svn Colony, Edulapuram, khammam rural Telanagana 507003, EDITOR : Boda prakash PH : 9000005078 & 9133935333 , RNI. NO TGTEL/26/A0372. EMAIL: manamahati@gmail.com